


— వా. సు.

## కథాకాలం -25 వ శతాబ్దం

అతని పేరు చింద్రాక్. బి. ఎ. పాసయ్యాక ఎందులోనూ సీటుకాని, ఉద్యోగం కాని దొరక లేదు. 'తెలుగు పునరుద్ధరణ సమితి' వారు నడిపే ఎమ్. ఎ. కోర్సులో కాంపిటీషన్ లేదు కనుక, సీటు దొరికింది. అయిష్టంగానే చేరా డందులో. ఆ కోర్సులో ఉన్న గ్లామరంతా ఆ సమితి వారిచ్చే స్టైపెండ్ మాత్రమే.

పరీక్షలకి కావలసిన దాంతో అంతే లోపలి కెళ్ళచుకుని పరీక్ష హాల్లో దాన్ని ఆన్సర్ బుక్స్ మీద పీడేసి ఎలాగైతేనేం 'ఎమ్. ఎ. తెలుగు' అని పించుకున్నాడు. 'తెలుగు పునరుద్ధరణ సమితి' వారు చింద్రాక్‌ని అభినందించి సన్మానించారు. అందుకు రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి— ఎమ్. ఎ. తెలుగు ఎవరూ చదవని ఈ రోజుల్లో అతను ముందుకు రావడం రెండు — వచ్చినవాడు వచ్చినట్టే ఉండిపోవడమో, మధ్యలో వెళ్ళిపోవడమో కాకుండా కోర్సంతా చదువు పూర్తి చెయ్యడం. ఇలాంటి వారు కనీసం పది మంది ఉంటే తెలుగు భాష మళ్ళీ తన గత వైభవాన్ని పొందుతుందని ప్రాజ్ఞులు అభిప్రాయపడ్డారు. చింద్రాక్‌కి మాత్రం తెలుగు భాష మీద కాని, దాని మాధుర్యం మీదకాని, దానికి సంబంధించిన మరే ఇతర విషయాల మీద కాని సదభిప్రాయం లేదు. ఇంకా కొద్ది అందంగా చెప్పాలంటే అసలెలాంటి అభిప్రాయమూ లేదు.

అతనికి పది తరాల ముందు వారి స్వగ్రామం అంతర్వేది. వారిలో ఒకతను ఉద్యోగం వెతుక్కుంటూ, వెతుక్కుంటూ ఒక అరబ్ దేశంలో స్థిరపడి పోయాడు. చింద్రాక్ తాతగారికి అక్కడో మనాని మిల్లు ఉండేది. ఏదో ప్రాంతీయ విషయమై తగాదా వచ్చి అక్కడి వాళ్ళు వీళ్ళని తరిమేస్తే, మళ్ళీ తెలుగు దేశానికి తిరిగి వచ్చారు.

మన మిత్రుడు ఫస్ట్ గ్రాడ్యుయేట్ అయినా ఎక్కడా పోస్ట్ దొరకలేదు. 'ఎమ్. ఎ. తెలుగు' కావాలని ఎవరూ అడగరు సరికదా, అతనికి ఎమ్.ఎ. తెలుగు అని చెప్పుకోవడం సిగ్గనాడా.

'తెలుగు పునరుద్ధరణ సమితి'లో ఒక లెక్చరర్ పెంబరువ్వారు. అతని పేరు పీవహా. అతనికి తెలుగంటే వల్లమాలిన అభిమానం. ప్రతిరోజూ పేటకలి అయినందరి ఎవరో ఒకర్ని ఈ సమితిలో చేర్పించమని కనుక వాళ్ళ విప్పియురిగా కృషి చేస్తుంటారు. 'మన్ని పూళిలోకి దింపింది ఈ పాపిలి పక్కే' అని చింద్రాక్కు, 'నై డిస్కవరీ ఈజ్ చింద్రాక్, ఎ జెమ్' అని పీవహా అనుకుంటూంటారు.

ఒకనాడు చింద్రాక్కు ఒళ్ళు మండిపోయి పీవహా మీదికి దాడిచేసి, 'నా కెరీర్ స్పాయిల్ చేశావు కాక, కోర్సులో కేసు పెడతానని బెదిరించాడు. పీవహా నిండుకుండ. అందుకే రవ్వంతైనా తొణకకుండా మరునాడు సమితి కార్యాలయంలో కలవమన్నాడు ఆవేశం పట్టలేకపోయాడు. చింద్రాక్, కసి, ఏహో కాంప్లెక్సు ఒకట్లో, పవ్వనంగా ఉంచేసి ఇంటికి వచ్చాక తిండున్న కుర్చీని, నైమన్ను తలిచి కాలు కుపోలా కోసాడు.

మరునాడు సమితి ఆఫీసులో పీవహా చెరుకు

పెట్టిన పుస్తకంలోని కొన్ని పంక్తుల్ని అతి కష్టం మీద కూడబలుక్కుని చదువుతూండగా చింత్రాక్ వచ్చాడు.

"వెల్‌కమ్ యంగ్ బాయ్! ఇది చాలా విలువైన పుస్తకం. బాలగంగాధర్ తిలక్ అని ఫ్యామ్ కవుల్లోని వాడు వ్రాసింది. 'అమృతం కురిసిన రాత్రి.' పేరు బాగుంది కదూ?"

"నాన్సెన్స్!"

"అలా అనకు, నాయనా. ఎమ్. ఏ. అనిపించు కున్నావ్, పిహెచ్. డి. కూడా ..."

"నో! దీనికే నేను చాలా సిగ్గుపడుతున్నా."

"ఏదో ఒకటి చెయ్యాలిగా, బాబూ? అందరిలా నువ్వూ ఉంటే నీ గొప్పతనం ఏమిటి, చెప్పు? నీవల్లే తెలుగు భాష మళ్ళీ తన గత వైభవాన్ని పొందాలని వ్రాసి ఉందేమో?"

"ఎందుకూ పనికిరాకుండా పోవాలని నా నుదుటి వ్రాతని మీరే తప్పు వ్రాసేలా ఉంది."

"నో, నో! ఇప్పుడు నువ్వు ఖాళీయేగా? మరోటి ఏదైనా దొరికేదాకా ఈ రీసెర్చ్ కొనసాగించు."

ఆ పుస్తకాన్నందుకుని ఒక పుట తిప్పాడు.

"ఇది చాలా గొప్ప పోయమ్" అన్నారు షెమా.

"ఏమిటండీ ఇది? పదండి ముందుకు, పదండి ముందుకు తోసుకుని...అనే అంటాడుకాని, ఎక్కడికో చెప్పడేం?"

"అది మనం కనుక్కోవాలి."

"అంత ఓపిక నాకు లేదు. పిచ్చికంటే పొలవా ళ్ళెవరైనా ఉన్నారా?"

"లేకేం? నన్నయ్య, పోతన అని చాలామంది ఉన్నారు. కానీ, వాళ్ళది ప్రీవర్స్ కాదు. దానికేదో మీటర్ ఉంది. దానిగురించి ఎవరికీ సరిగ్గా తెలియదు."


"అయితే ఎవరైనా మంచి ప్లేరైట్ ..."

"అవ్వె, నాటకాల్లో మాండలిక పదాలుంటాయి. ఆ స్లాంగ్ ..."

"అయితే నవలలు."

"సరే. అయితే ఈ రాక్ నిండా నవలలున్నాయి. చూజ్ యువర్ వన్."

వారం రోజుల తరవాత చింత్రాక్ ఒక నాలుగు నవలలు తెచ్చి షెమా కిచ్చాడు.




"భావమీద, మగాళ్ళ పూహ మీద రీసెర్చ్ ఏమిటండీ? ఏ డర్టీ ఇనార్గానిక్ సబ్ స్టెన్స్!"

"ఇది చాలా కష్టమైనది. అందుకే చాలామంది కిది అర్థంలేనిదానిలా అనిపిస్తుంది. గో ఎహెడ్. నీ కన్ని పదువియూలకా ఇస్తుంది సమితి. ఇదివరకటి కంటే రెండింత లిస్తుంది స్టైపెండ్."

స్టైపెండ్ అనే పదం వినేసరికి చింత్రాక్ ముఖం విప్పారింది. దాన్ని జేబ్‌గా చేసుకుని షెమా "ఇంద, ఇది చదువు" అన్నాడు.

"గాజు కెరటాల వెన్నెల సముద్రాలు
జాజిపూల అత్తరు దీపాలు
మంత్ర లోకపు మణి స్తంభాలు
నా కవితా చందనశాలా సుందర చిత్రవిచిత్రాలు"

"ఎలా ఉంది?"

"స్టుపిడ్! జాజి పూల అత్తరు దీపా లేమిటండీ? పూలు పెర్ఫ్యూమ్‌ని, దీపాలు లైట్‌ని ఇస్తాయి."

"అది కాదు, నాయనా."

"అబ్బె, ఇతను కాదు. ఇంకెవరైనా ఉన్నారా?"

"ఇది శ్రీశ్రీ అని ఒక మహాకవి ..."

అన్నీ కూడా 20 వ శతాబ్దంలో ఒక మహా రచయిత్రి వ్రాసినవి. ఆవిడ పేరు విపంచి.

"వెరీ గుడ్. ఈవిడ చాలా నవలలు వ్రాశారు. వాటిమీద సోదాహరణ ప్రసంగాలు కూడా అప్పటో ఉన్నాయి. వాటిని నేనుతెప్పిస్తాను. ఈవిడ సుమారు మూడు వందలకు పైగా నవలలు వ్రాశారు. వాటిలో 250 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఐ విల్ గెట్ యు ఆల్ది మెటీరియల్. ఆల్ది బెస్ట్!" అన్నారు షెమా. తను చేయలేని పని (అతనికి తెలుగు సరిగ్గా రాదు) తన శిష్యుడు చేస్తున్నందుకు అమితంగా సంతోషించారు.

ఆరు నెలలపాటు చింత్రాక్ నిద్రాహారాలు మాన లేదు. కానీ మిగిలిన వ్యాపకాలన్నీ మానేసి విపంచి విరచితమైన నవలలన్నీ క్షుణ్ణంగా చదివి ఎట్టకేలకు తన పేపర్స్‌ని సమితికి అందజేశాడు. అందులో భావాన్ని క్లుప్తంగా చెప్పాలంటే —

రచయిత్రి జీవిత కాలం:— శ్రీమతి విపంచి 20వ శతాబ్దపు తొలి అర్ధభాగంలో మహా రచయిత్రిగా పేరు గాంచి దాదాపు రెండున్నర దశాబ్దాలు సాహితీ రంగాన్ని ఉగ్రరూపాల ఏలాగించారని ఆవిడ వ్రాసిన నవలల్లోని ముందు మాటలు, పీఠికలు లాంటివి చెబుతున్నాయి.

సమకాలికులు:— ఎంద రున్నప్పటికీ, ఈవిడదే అగ్ర స్థానం అని చెప్పడానికి విపంచి గారు వ్రాసిన నవలల సంఖ్యే నిదర్శనం.

సామాజిక స్పృహ:— శ్రీమతి విపంచి నవలల్లో కొట్టవచ్చినట్టు కనిపించేది సామాజిక స్పృహ. దీనికోసమే ఆవిడ కలం పట్టారా అనే అనుమానం వచ్చేలా ఉంటాయి ఆవిడ నవలలు.

పాత్రల ఎన్నిక, చిత్రీకరణ:— "విపంచిగారి పాత్రలన్నీ వాస్తవానికి దగ్గరలో కాక, వాస్తవంలోంచి లేచివచ్చిన ట్టుంటాయి" అని ఆవిడ వ్రాసిన 'అశ్విని' నవలకు పీఠిక వ్రాసిన వేమదుంప వెకుమకిరావుగారి అభిప్రాయం. ఆవిడ పాత్రలన్నీ ఉదాత్తంగాను, గంభీరంగాను, ఐలువుగాను, ఎడ్యుకేటివ్‌గాను, సమస్యకు ప్రతిరూపంగాను, పరిష్కారానికి పునాదులు గాను, మానవత్వానికి, మంచితనానికి అద్దం పట్టే నట్టుగాను ఉంటాయి.

విపంచిగారి స్త్రీ పాత్రలు:— విపంచి గారు స్త్రీ పాత్రల్ని చిత్రించడంలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించారని చెప్పడానికి ఆవిడ వ్రాసిన ఏ నవలనైనా ఉదాహరణగా తీసుకోవచ్చు. ప్రతి నవలలోను ఆ నాటి స్త్రీ అనుభవించిన కష్టాల్ని, స్త్రీలకు జరిగే అన్యాయాల్ని ఎత్తి చూపిన మహా రచయిత్రి ఆవిడ.

సంఘసేవ:— ఆ నాటి పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని సాంఘిక దురాచారాల్ని అరికట్టడాని కెంతో కృషి చేశారు శ్రీమతి విపంచి. పాత్రల్ని, సన్నివేశాల్ని ఎంతో నేర్పుతో నడిపే 'స్పార్క్ ఆవ్ క్రియేటివిటీ' ఆవిడలో ఉంది. నిరక్షరాస్యులైన వారిని సైతం ఎడ్యుకేట్ చెయ్యడానికి చలన చిత్రాలే సరిఅయిన మీడియా కనక విపంచిగారు చలన చిత్రాలకు నవలలు వ్రాసి సంఘ సేవ చేశారు.

* * *

తెలుగు పునరుద్ధరణ సమితి వారు చింత్రాక్ అందించిన 'శ్రీమతి విపంచిగారి స్త్రీ పాత్రలు' పేపర్స్‌ని ఆమోదించి అతనికి డాక్టరేట్ ఇచ్చారు. (అటుపై నెప్పుడూ అతను సమితి కార్యాలయానికి వెళ్ళలేదు—)

ఆకాశం ఫెళ్ళున నవ్వింది.

## 2

# కథాకాలం 20వ శతాబ్దం

"క్లాసుపుస్తకాలు చదవడం లేదా తెల్లారింది మొదలు పడుకునేంతవరకు ఆ దిక్కుమాలిన నవలలు మోహాన్నే తను కోవడం తప్ప?"

వంటింట్లోంచి వర్ధనమ్మగారు మండలిం చారా ఉదయమే నవలలో మునగబోతున్న సుభద్రను.

'వెధవ కొంపలో నవల చదవడానికి కూడా వీలులేదు' అని గొణిగి, "ఏమమ్మా? వచ్చాడి రుబ్బాలా?" అని అరిచి నట్టడిగింది తల్లిని.

"నీ పనులు నువ్వు చేసుకుంటే నాకు చేసినంత ఫలితం. నిన్ననే తడిపెట్టుకున్న నీ గుడ్డల్ని ఉతుక్కో త్వరగా. లేకపోతే కాలేజీకి టైమయిందని

చిందులు తొక్కుతావు."

తను చదువుతున్న నవలని జాగ్రత్తగా కాలేజీ పుస్తకాల మధ్య భద్రపరిచి చాకిరేవు కేగింది సుభద్ర.

ఒక రోజున సుభద్ర వాళ్ళ కుటుంబమంతా ఒక నాటకానికి వెళ్ళారు. అక్కడ సుబ్బారావు అనే అయిదారు కథలు వ్రాసిన రచయితను సుభద్రకు పరిచయం చేశాడు వాళ్ళన్నయ్య.

అప్పటివరకూ పత్రిక వచ్చింది కదా, అందులో కథలు, నవలలు ఉంటాయి కదా అని చదవడమేకాని, వాటిని రచయితో రచయిత్రో వ్రాస్తారని, వాళ్ళ పేరుని కూడా గుర్తుంచుకోవాలని అలాంటివి ఆమెకు తెలియదు.

సుబ్బారావు పరిచయం అయాక రచనతోబాటు వ్రాసిన వారి పేరు, ఇదివరకు వారు వ్రాసినవాటి పేర్లు లాంటి రీసెర్చ్ ఎంతో చేసి చేసి ఇంటర్మీడియట్ రెండోసారి తప్పింది. మళ్ళీ పరీక్ష కట్టమని ఇంట్లో వాళ్ళు అనసూ లేదు, ఆమె అడగనూ లేదు. ఒక రోజులో ఇరవై నాలుగు గంటలూ ఖాళీయే.

ఒక శుభముహూర్తాన సుభద్రకో మహత్తరమైన ఆలోచన మెరుపులా వచ్చింది. 'మనమూ కథ లెందుకు వ్రాయకూడ' దని. ఆమె అసలే లేడి అందులోనూ లేచింది. ఇక పరుగున కేమి లోటు. కలాన్ని నాలుగు రోజులపాటు కాగితాలపై మెలికలు తిప్పి 'ఖైదీ' అని నామకరణం చేసింది. తనకది చాలా గొప్పగా అనిపించింది. కాని, ఎదుటి వాళ్ళకెలా ఉందో తెలుసు కోవాలని ఉంది. ఎలా? ఇంట్లోవాళ్ళకి కాకరకాయ కూరే తప్ప కథలు ఒంటబట్టవు.

మెరుపులా వచ్చిన ఆలోచనని చురుకుగా ఆచరణలో పెట్టింది.

కొద్ది మార్పులు అవసరమైనప్పటికీ కథ చాలా బాగుందన్నాడు సుబ్బారావు. తనకు బాగా తెలిసి ఉన్న ఒక ఎడిటర్ కిస్తానని హామీ కూడా ఇచ్చాడు.

నెల తరవాత ఆ కథ అచ్చయింది. దాని రచయిత సుబ్బారావు అని సాక్ష్యమిస్తోంది ఆ పత్రిక.

సుబ్బారావు ఏదో కథ చెప్పి సుభద్రని కన్విన్స్ చేశాడు. ఆ 'ఖైదీ' కథని తనే వ్రాశానని చెప్పుకుంది సుభద్ర. కానీ, ఎవరూ నమ్మలేదు. పైపెచ్చు కొందరు మొహం మీదే ఎగతాళి చేశారు. ఆ ఎగతాళికి బదులుగా భద్రకాళి రూపం దాల్చింది సుభద్ర.

కడుపు మండిపోయి రోజు కో కథ వ్రాయసాగింది. వ్రాసింది వ్రాసినట్టే పంపడం పంపినవి పంపినట్టే తిరిగి రావడం రివాజైపోయింది. తిరిగి వచ్చిన కథ నందుకుంటున్న ఆమె ఏడుపుమొహాన్ని చూడలేక ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేద్దామనికూడా ఒకటి, రెండు సార్లు అనుకున్నాడా వాడ పోస్ట్‌మన్. ఒక కథ నెలరోజులైనా తిరిగి రాలేదు. తన వైఫల్యపు ఎడారిలో ఇది సత్ఫలపు ఒయాసిస్సనుకుందేకాని, 'ఏమిటి, గురూ! నా అడ్రెసు కాగితం మీద వ్రాసి కవరు కంటించావు' మరొకళ్ళ అడ్రెసు వ్రాశావా పొరపాటున కవరుపై?' అని ఆ పత్రిక ఆఫీసులోని సబ్—ఎడిటర్‌కి వచ్చిన జాబు సంగతి సుభద్రకి తెలియదు.

ఒకనా డామెకో చిట్కా తెలిసింది. ఉన్న పత్రికల ఆఫీసు లన్నింటికి స్వయంగా వెళ్ళి కథలిచ్చి ప్రతి మూడో రోజూ వెళ్ళి 'నా కథ' అంటూ అక్కడి వాళ్ళని ప్రాణం తీయ నారంభించింది.

ఒకానొక ఎడిటర్‌గారు, సుభద్ర అనే పేరు మోటుగా ఉందన్నారు.

మీరే ఏదైనా మంచిపేరు చూడండి: రెండున్నర మెలికలు తిరిగి అంది.

"విపంచి బాగుంటుం దనుకుంటాను."

"అనుకోనక్కర లేదు, కన్ఫర్మ్ చేసుకోండి. విపంచి చాలా బాగుంది. థాంక్స్!"

అతని మాటని మన్నించినందుకు ఎంతో సంబర పడ్డా డతను. అడపా దడపా కథలు పడ నారంభించాయి.

తను వ్రాసిన ప్రతి కథా ఒక ప్రబంధమను కునేది విపంచి ఉరఫ్ సుభద్ర. ప్రచురితమైన ఒక్కొక్క కథా మరో పది కథలని రచింపజేసేది.

ఇలా కథలు వ్రాసి వ్రాసి నవలల మీద పడింది.

'ఆడ పాఠకులే ఎక్కువ కనక వాళ్ళకి సంబంధించిన రచనల్ని ప్రచురిస్తేనే మా పత్రికలు బతుకుతాయి' అన్న ఒక ఎడిటర్‌గారి వాక్యాన్ని ఆదర్శంగా పెట్టుకుని తొలి నవల పూర్తి చేసింది విపంచి.

పాఠకులకి బాగా అలవాటైన పేరు కనక ఆ నవల చాలా బాగుందని (తమ పేరు పత్రికలో చూసుకోవాలనుకునే వారితో సహా) చాలామంది ఉత్తరాలు వ్రాశారు.

సంతోషాన్ని పట్టలేక ఆ వూపులో వూపు నాలుగు నవలలు వ్రాసి ఉన్న నాలుగు పత్రికలకు పంపించింది. అవన్నీ కాస్త ఇంచుమించులో ఒకేసారి అచ్చు కావడంతో విపంచి పేరు నవలా సామ్రాజ్యంలో నలు మూలలా మారుమోగిపోయింది.

పత్రికల్లో అచ్చయిన వాటిని పుస్తకాలుగా వేస్తామని కొందరు పబ్లిషర్లు ముందుకు వచ్చారు. వాటిలోని ఒకానొక నవలకి ఒక మహారచయితని అందరూ అచ్చేసిన చేమకుంప చెకుముకిరావుగారు పీఠిక వ్రాస్తూ 'ఈవిడ నవలల్లో సామాజిక స్పృహ ఉందని గట్టిగా అన్నారు. ('ఆమాత్రంకూడా వ్రాయకపోతే పిచ్చి పోతుందని అలా వ్రాశాను' అని మిత్రులకి సంజాయిషీ చెప్పుకున్నా డత నొకా నొక బారులో.)

అసలు సామాజిక స్పృహంటే ఏమిటో అర్థం కాలేదు విపంచికి. తను వ్రాసిన నవలలన్నీ మళ్ళీ మళ్ళీ చదువుకుంది. అయినా వాటిలో ఎక్కడా ఆమెకు సామాజిక స్పృహ ఉన్నట్లు అనిపించలేదు. కనీసం అలాంటి పదమైనా ఎక్కడా ఉపయోగించ లేదు. అధమం అలాంటి (ఆ పేరుగల) పాత్రైనా తన నవలల్లో ఎక్కడా రాలేదు. అసలీ సామాజిక స్పృహ అంటే ఏమిటో అంతు పట్టని విపంచి మరోసారి తన నవలలన్నీ చదువుకుని, 'ఓహో! ఇలా ఉంటే సామాజిక స్పృహ ఉన్నట్టన్నమాట' అనుకుని అదే క్రమంలో పుంఖానుపుంఖాలుగా మరి కొన్ని నవలలు వ్రాసింది.

ఆవిడ హోదా మరి కొద్దిగా ఎదిగింది. అది తనకి తెలిసిన మరుక్షణం నుంచే రచనల్ని కమర్షియలైజ్ చేసేసింది. పట్టుచీర కొనుక్కోవాలనిపించి

---

వడలోపడ్డ వేప, పేదవాడికి జరిగే న్యాయం ఒక్కటే - అవి బయటపడడం కష్టం.

— షేక్స్‌పియర్

---

నప్పుడు, ఇంపోర్టెడ్ ఓవు రికార్డు కొనాలనిపించినప్పుడు, ఇంట్లో ఏదైనా ఫంక్షన్ ఘనంగా చెయ్యవలసి వచ్చినప్పుడు, తన పెళ్ళి రోజును కాశ్మీరులోని డాల్ లేక్ వద్ద సెలిబ్రేట్ చేసుకుందామనుకున్నప్పుడు ఆమె బాధ పడలేదు. ప్రతి అవసరానికి ఒక్కొక్క నవల వ్రాసి పారేసింది.

ఒకనాడొక ప్రొడ్యూసర్ వచ్చి ఆమె నవలని సినిమాగా తీస్తానన్నాడు. పొంగి పోయింది. ఒక నవలని అమ్మేసింది. అతను సినిమా తీసేశాడు. కానీ, ఆ రెంటికి అసలు సంబంధం లేదు. అదేమిటని అడిగితే, 'మీ నవలని ఉన్న దున్నట్లే తీసి ఉంటే ఈ పాటికి గావంచాతో ఊర్లో తిరగ వలసి వచ్చేదని, ప్రొడ్యూసరు, డైరెక్టరు ఇద్దరూ జాయింటుగా అన్నారు. 'సినిమా కథలన్నీ మే మిప్పుడు మార్చి నట్టుగానే ఉండాలని హితోపదేశం చేశారు. ఎడాపెడా వ్రాయసాగింది సినిమా నవలలు, విపంచి.

సినీ-నవలా రచయిత్రి విపంచికి ఒకనాడు ఘనంగా సన్మానం జరిగింది.

ఆకాశం ఫెళ్ళున నవ్వింది.

## 3

## కథా కాలం - 30 వ శతాబ్దం

అతని పేరు భారత్. అతను పట్టరాని సంతోషంతో ఉబ్బి తబ్బిబ్బవుతున్నాడు. అందుకు కారణం అతని కానాడే పిహెచ్. డి. ఇచ్చారు. అతని సబ్జెక్ట్ '25వ శతాబ్దంలో తెలుగు' డాక్టర్ చింత్రాక్" 25 వ శతాబ్దంలో డాక్టర్ చింత్రాక్ అనే మహాపురుషుడు తెలుగు భాషకు ఎంతో గణనీయమైన సేవ చేశాడని, అతనే లేకపోయి ఉంటే ఈ పాటికి 'తెలుగు' అనే భాష ఉండేదనికూడా ఎవరికీ తెలిసేది కాదని అతను డాక్టర్ చింత్రాక్‌నే సబ్జెక్ట్‌గా చేసుకుని విజయం సాధించి డాక్టరేట్ పొందాడు.

ఆకాశం ఫెళ్ళున నవ్వింది (డార్విన్ సిద్ధాంతం తెలియక

*

ఫలితం ఫలితం ఫలితం

**తెల్లమచ్చలు**

మా ఆయుర్వేద చికిత్స మచ్చలను తొలగిస్తుంది. మా ఔషధాలను క్రమం తప్పక వాడటంతో చాల కొద్దికాలంలోనే మచ్చల రంగు మారింది. మీరుకూడ మా చికిత్సను తప్పక పరీక్షించాలి. ఒక బుడ్డి మందు ఉచితంగా ఇవ్వబడుతుంది. వెంటనే వ్రాయండి.

Gautam Chikitsalaya (SDP)
P. O. Katrisarai (Gaya)